భార్యపై అను మానం పెనుభూతమైంది. అతడిలో కసాయిని నిద్ర లేపింది. విచక్షణ కోల్పోయేలా చేసింది. 13 నెలల తన కుమార్తెను చంపి, తాను ఆత్మహత్య చేసుకోవాలను కున్నాడు. భార్య పుట్టింటికి వెళ్లడంతో పథకం ప్రకారం అక్కడికి వెళ్లాడు. ముందుగా మద్యంతాగి, ఆతర్వాతఎలుకల మందు తాగాడు. పాలల్లో ఆ ఎలుకల మందు కలిపి తన చిన్నారికీ పట్టాడు. అతడి తతంగాన్ని, భార్య, అత్త గుర్తించారు. ఈ నిర్వాకంపై అల్లుడిని అత్త మందలించింది. దీంతో అతడు కోపంతో అత్త గొంతును కోశాడు.చిన్నారి,అత్త ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం తమ్మవరం లో మంగళవారం కలకలం సృష్టించింది.

- చింతలపాలెం


చికిత్స పొందుతున్న నవ్యశ్రీ


చికిత్స పొందుతున్న అత్త, పాప నవ్యశ్రీ


నిందితుడు నరసింహారావు

- **13 నెలల చిన్నారికి ఎలుకల మందు పట్టించిన తండ్రి**
- **మందలించిన అత్త గొంతుకోసిన కసాయి**
- **మద్యం మత్తులో ఎలుకల మందు తాగి దారుణం**
- **విషమంగా చిన్నారి, అత్త పరిస్థితి**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగుబండకు చెందిన చిల్లా నర్సింహారావుకు, అదే జిల్లా చింతలపాలెం మండలం తమ్మవరం గ్రామానికి చెందిన అమిరె లావణ్యకు మూడేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు 13 నెలల పాప నవ్యశ్రీ ఉంది. ఈ కుటుంబం మేళ్లచెర్వు మండల కేంద్రంలో నివసిస్తున్నారు. మద్యానికి బానిసైన 27 ఏళ్ల నరసింహారావు భార్యతో నిత్యం గొడవపడేవాడు. ఆమెకు వివాహేతర సంబంధం ఉందని వేధించేవాడు. వారం రోజుల క్రితం భార్యభర్తల మధ్య గొడవ జరగడంతో లావణ్య తన పుట్టినిల్లైన చింతపాలెం మండలం తమ్మవరం వచ్చింది. రెండు రోజులుగా పూటుగా మద్యం తాగుతున్న నరసింహారావు మంగళవారం ఉదయం అత్తగారింటికి వచ్చాడు. ముందుగా మద్యం తాగాడు. భార్యను, 13నెలల చిన్నారిని కడతేర్చి తానూ ఆత్మహత్య చేసుకోవాలను కున్నాడు. ముందుగా ఎలుకల మందును నీళ్లలో కలుపు కుని తాగాడు. తర్వాత పాలల్లో ఎలుకల మందు కలిపి చిన్నారికి తాగించాడు. అతడి చర్యను భార్య, అత్త గమనించారు. అత్త అమిరె లక్ష్మి అతడి చేష్టలకు మందలించింది. దీంతో అతడు కోపంతో బ్లేడుతో ఆమె గొంతు కోశాడు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న అత్త లక్ష్మితో పాటు చిన్నారి నవ్యశ్రీని స్థానిక ఆస్పత్రికి తరలించారు. వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. నిందితుడు నరసింహారావును పోలీసులు అదుపులోకి తీసుకుని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కొద్ది మొత్తంలోనే అతడు ఎలుకల మందు తాగినందున ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు.


ఘటనలో బైకుపై పడిన రక్తం

వివాహేతర సంబంధం పెట్టుకున్నందుకే..

భార్యకు వివాహేతర సంబంధం ఉందని నిందితుడు ఆరోపిస్తున్నాడు. ఆ బాధతోనే భవిష్యత్ లో పాపకు తల్లినుంచి ఇబ్బంది రాకూడదనే బిడ్డను చంపి తనూ ఆత్మహత్య చేసుకోవాలనుకున్నట్లు చెబుతున్నాడు.

మంత్రాల నెపంతో తాత, మనవడిపై దాడి

- **పోలీసులతో వాగ్వాదం**
- **గ్రామంలో ఉద్రిక్తత**

చౌటుప్పల్ రూరల్, జనవరి 2: మంత్రాల నెపంతో తాత, మనవళ్లపై గ్రామస్థులు దాడి చేశారు. ఈ సంఘటన మండలంలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిత్రాల మల్లయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంత కాలంగా మల్లయ్య ఇంటి సమీపంలోని కాలనీవాసులు అనారోగ్యాలకు గురవుతుండడంతో పాటు, మహిళల దుస్తులు అపహరణకు గురవుతున్నాయి. వీటికి మల్లయ్య మంత్రాలే కారణమని కాలనీ ప్రజలు అనుమానించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి మల్లయ్య మనవడు సురేష్ ఇంటి సమీపంలో ఉన్న ఓ మహిళ దుస్తులను అపహరించాడు. దుస్తులను దొంగిలిస్తుండగా కాలనీ వాసులు గమనించి యువకుడిని పట్టు కొని దేహశుద్ధి చేశారు. తెల్లవారే వరకు ఆ యువకుడిని గ్రామస్థులు గేటు కట్టేసి ఉంచారు. దుస్తులను ఎందుకు దొంగిలించ వని యువకుడిని నిలదీయగా, మంత్రాల కోసం తా త మల్లయ్య తీసుకురమ్మన్నాడని బదులిచ్చాడు. దీంతో కోపోద్రిక్తులైన గ్రామస్థులు మంగళవారం మల్లయ్య ఇంటిపై దాడి చేసి అతడిని చితకబాదారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మల్లయ్యను విడిపించడానికి ప్రయత్నించగా, పోలీసులకు గ్రామస్థులకు మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఏసీపీ రమేష్, సీఐ నవీన్ కుమార్, ఎస్‌ఐలు సాయిలు, మల్లేశ్వరిలు, తహసీల్దార్ మాధవి భారీ బందో బస్తు మధ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మల్లయ్య, సురేష్‌లను విడిపించేందుకు ఏసీపీ రమేష్ గ్రామస్థులతో చట్టప రంగా వారిని శిక్షిస్తా మని హామీ ఇచ్చినా గ్రామస్థులు ససేమిరా అనడం తో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మల్లయ్యను మేమే శిక్షిస్తామని గ్రామస్థులు భీష్మించుకు కుర్చున్నారు. పోలీసులు గ్రామస్థులతో చర్చిస్తూనే చాకచక్యంగా ఇంటి వెనక నుంచి మల్లయ్య, సురేష్‌లను ద్విచక్ర వాహనంపై చౌటు ప్పల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం గ్రామస్థులతో చర్చించి, మల్లయ్యను చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.


పోలీసులతో వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు, (ఇన్ సెట్‌లో గ్రామస్థుల చేతిలో గాయపడిన మల్లయ్య)

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

మోత్కూరు, జనవరి 2: మండలంలోని పొలడుగు గ్రామంలోని 2వ వార్డులో సుమారు రెండు మాసాలుగా మంచినీటి సరఫరా కావడం లేదంటూ ఆ వార్డు మహిళలు మంగళవారం ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ తమ వార్డులో మంచినీరు రావడం లేదని ఎన్నిసార్లు సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సుమారు అరకిలోమీటరు దూరంలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుండు వెంకటనర్సు, బరిగెల నారాయణ, బరిగెల వెంకటమ్మ, సత్తమ్మ, లక్ష్మీ, భద్రమ్మ, పార్వతమ్మ, ముక్కిడి వసంత, వీరమ్మ, రజిత, రమాదేవి, ఊర్మిళ, సోమలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


గ్రామపంచాయతీ ఎదుట ధర్నా చేస్తున్న మహిళలు

రేషన్ డీలర్లకు వెయింగ్ మిషన్ల పంపిణీ


మోత్కూరు, జనవరి 2: మండలంలోని రేషన్ డీలర్లకు మంగళవారం తహసీల్దార్ జి.దశరథనాయక్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాల్లో మోసం జరగ కుండా ప్రభుత్వం డీలర్లకు ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు అందిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేందర్‌రెడ్డి, డీలర్ల సంఘం అధ్యక్షుడు గార్లపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు, జనవరి 2: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ లాయక్‌అలీ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం డీలర్లకు వెయింగ్ మిషన్లు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో వీఆర్వో సత్యనారాయణ, డీలర్లు పాల్గొన్నారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు, జనవరి 2: మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం తపస్(టీపీయూఎస్) 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏళ్ల అనంతరెడ్డి, హెచ్ ఎం అండెం వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్, కైలాసం,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హస్తవ్యస్తం..



గ్రామ పంచాయతీలకు.. ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న నేపథ్యంలో.. కాంగ్రెస్ నాయకుల్లో అంతర్గత కుమ్ములాటలు రచ్చకెక్కుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కించుకోవడమే లక్ష్యంగా నేతల మధ్య గ్రూపు తగాదాలు బహిర్గతమై.. పరస్పర విమర్శలు.. ఆరోపణలు.. పత్యారోపణలతో కాంగ్రెస్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి..

- కాంగ్రెస్‌లో కుమ్ములాటలు
- నేతల మధ్య అనైఖ్యత..
- ఉత్తమ్ వర్గీయులు వర్సెస్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వర్గం

యాదాద్రి, జనవరి2: అధికార టీఆర్ఎస్‌కు గట్టి పట్టుగల యా దాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్‌ను పటిష్ఠ పరిచి కలిసికట్టుగా పోరాడాల్సిన నేతల మధ్య అనైఖ్యత పార్టీక్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తోంది. జిల్లాలోని 16మండలాల్లో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా, తుంగతుర్తి, మునుగోడు నియోజకవర్గాల్లో రెండేసి, నకిరేకల్ నియోజకవర్గంలో ఒక్క మండలం విస్తరించి ఉన్నాయి. భువనగిరి పార్లమెంట్ పరిధిలోగల ఈఐదు అసెంబ్లీ నియోజకవర్గాల తో పాటు ఎంపీ స్థానానికి అధికార టీఆర్ఎస్ ప్రాతినిథ్యం వహిస్తోంది. టీఆర్ఎస్‌కు బలమైన పట్టుగల ఈ నియో జకవర్గాల్లో బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ కాంగ్రెస్. అయితే రాబోయే ఎన్నికల్లో ఈ స్థానాల నుం చి కాంగ్రెస్ అభ్యర్థిత్వాలపై ప్రయత్నాలు.. నియోజకవర్గాల్లో పట్టుకోసం తాపత్రయం కారణంగా కొన్ని చోట్ల రెండు గ్రూపులుగా.. మరికొన్ని చోట్ల తటస్థ నేతలతో కలిపి చూస్తే మూడు ముక్కల ఆటగా.. కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు కొనసాగుతున్నాయి.

రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో ఆది నుంచి టీపీసీసీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, సీఎల్పీ ఉప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ కోమ టిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు మధ్య వర్గవిభేదాలు కొనసాగుతున్నాయి. ఒకరిపైఒకరు బహిరంగంగానే విమర్శలు చేస్తూ వస్తున్నారు. టీపీసీసీ మార్పు కూడ జరుగుతుందనే ప్రచారం చేశారు. అయితే రాష్ట్రస్థాయిలోని వర్గవి భేదాలు ప్రస్తుతం జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయికి చేరుకున్నాయి. యాదాద్రి భువ నగిరి జిల్లాలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అనుకూల వర్గీయులు ఒక బలమైన గ్రూపుగా కార్యకలాపాలు కొనసాగిస్తుండగా.. ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన అనుచరులతో మరో గ్రూపుగా ఏర్పడ్డారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు మునుగోడు నియోజకవర్గానికి చెందిన కే.శే.రాజ్యసభ సభ్యుడు పాల్వాయి గోవర్దన్ రెడ్డి కూతురు పాల్వాయి స్రవంతి, తుంగతుర్తిలో నియోజకవర్గంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని వ్యతిరేకిస్తూ తమ అనుచరవర్గంతో ప్రత్యేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.


కాంగ్రెస్‌లో ఇన్ చార్జిల వ్యవస్థ లేదు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఎన్నికల్లో పార్టీ టికెట్‌పై పోటీచేసిన అభ్యర్థులే నియోజకవర్గ బాధ్యతలు చూస్తారని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇటీవల అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ పెట్టిన భువనగిరి, మునుగోడు ఇన్‌చార్జిను మిగతావా రు గుర్తించడం లేదని, ఈ నియోజకవర్గంలో మీరే పోటీ చేస్తారంటూ అక్కడక్కడ ఉత్తమ్ ప్రకటిస్తున్నదానికి కూడ ఆమోదం ఉండదని అంటున్నారు. భువనగిరి పార్లమెంట్, ఏడుఅసెంబ్లీ పార్టీకి బలమైన అభ్యర్థులను పెట్టి గెలిపిస్తామని దీమా వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తలను అయోమయానికి గురిచేయడానికే: ఉత్తమ్ వర్గీయులు

యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులను అయోమయం చేయడానికే ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శలు చేస్తు న్నారని ఉత్తమ్ వర్గీయులు అంటున్నారు. అధిష్టానం ఆమోదంతో నియమించిన టీపీసీ సీని, దాని కింద పార్టీ కోసం పనిచేస్తు న్న నాయకులను గౌరవించాలని సూచిస్తున్నారు. సొంతపార్టీ నేతలను విమర్శించి ప్రతిష్ఠ దెబ్బతీసేలా చేస్తున్నవ్యాఖ్యలపై రాష్ట్ర వ్యవహా రాల ఇన్‌చార్జి కుంతియాకు ఫిర్యాదు చేస్తా మంటున్నారు. అయితే అద్దంకి దయాకర్, జానారెడ్డి ముఖ్యఅనుచరుడు మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి వంటి సీనియర్‌నాయకులు మాత్రం రెండు గ్రూపులకు సమదూరంగా ఉంటున్నారు.

నియోజక వర్గంలో పట్టుకోసం పాట్లు..



దేవరకొండ, జనవరి 2: నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం గతంలో కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటగా ఉండేది. పార్టీ నుంచి గెలుపొందిన ప్రజా ప్రతి నిధులు, నాయకులు గతంలో టీఆర్ఎస్‌లో చేరారు. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సైతం 2014 ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా కాంగ్రెస్ పొత్తు ఉండడంతో గెలు పొందాడు. జడ్పీచైర్మన్ బాలునాయక్‌సైతం కాంగ్రెస్ పార్టీనుంచే చందంపేట జడ్పీటీసీగా గెలిచి జడ్పీచైర్మన్ గా బాధ్యతలు చేపట్టి, ఆ తరువాత టీఆర్ఎస్‌లో చేరారు. కాగా దేవరకొండ నియోజకవర్గంలో పట్టుకోసం కాంగ్రెస్ నేతలు కృషిచేస్తున్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ భిల్యానాయక్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరడంతో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పుంజుకుంది. పార్టీ దేవరకొండ నియోజవర్గ ఇన్‌చార్జిగా కేతావత్ జగన్ లాల్ నాయక్, వడ్త్య రమేష్‌నాయక్, నేనావత్ కిషన్ నాయక్‌లు సైతం కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు వెళుతున్నారు. ఇటీవల కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దేవరకొండలో భారీ ర్యాలీ, సభ నిర్వహించడంతో కాంగ్రెస్ శ్రేణు ల్లో నూతనోత్సాహం నింపినట్టయింది.

మిర్యాలగూడెంలో అయోమయం..

మిర్యాలగూడ, జనవరి 2: మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్టీ నుంచి అధికార టీఆర్ఎస్‌లోకి నేతలు భారీగా వలసలు వెళ్లారు. దీంతో నియోజకవర్గంలో గతంలోని ద్వితీయ శ్రేణి నాయకత్వమే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కు మిర్యాలగూడ నియోజకవర్గం కంచుకోటగా ఉండేది. కాంగ్రెస్ తరపున గెలుపొందిన ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధికార టీఆర్ఎస్‌లోకి వెళ్లే సమయంలో ఒక జడ్పీటీసీ మినహా తక్కిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ మండల అధ్యక్షులు పార్టీ ఫిరాయించారు. దీంతో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌నాయక్, దామరచర్ల జడ్పీటీసీ శంకర్‌నాయక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ.కరీంలు పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్నారు. గతంలో జానారెడ్డి నియోజకవర్గ నేతలతో నిత్యం టచ్ లో ఉండేవారు. ఇటీవల నియోజకవర్గంపై దృష్టిపెట్టకపోవడంతో సీఎ ల్పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు.

సాగర్ నియోజకవర్గంలో ఊరట...

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కుందూరు జానారెడ్డి మూడు దశాబ్దాలుగా పట్టుకొనసాగిస్తున్నారు. ఆయనకు ముఖ్య అనుచరులుగా ఉన్న ఐదారుగురు ముఖ్యనేతలు అధికార టీఆర్ఎస్‌లోకి వెళ్లారు. జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి సైతం టీఆర్ఎస్‌లోకి వెళ్లడంతో జానారెడ్డికి ప్రథమ, ద్వితీయ శ్రేణి నాయకుల కొరత ఏర్పడింది. అదేసమయంలో లింగారెడ్డి మళ్లీ కాంగ్రెస్‌లో చేరడంతో జానారెడ్డికి ఊరట లభించింది. జానారెడ్డి తనయుడు కుం దూరు రఘువీర్‌రెడ్డి నియోజకవర్గంపై పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు.

పేటలో ఎవరికి టికెట్ వచ్చినా ఓకే..

(ఆంధ్రజ్యోతి, సూర్యాపేట) సూర్యాపేట జిల్లా కాంగ్రెస్‌లో సమైక్యత రాగం వినిపిస్తోంది. నల్లగొండ జిల్లాలో అభిప్రాయ భేదాలు ఉంటే ఇక్కడ మాత్రం అందరూ కలిసికట్టుగా పని చేయడానికి అంగీకరించారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ ఎవరికి వచ్చినా టి కెట్ దక్కని వారు పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పోటీ చేసిన అద్దంకి దయాకర్‌తో పాటు గుడిపాటి నర్సయ్య, అన్నెపర్తి జ్ఞానసుందర్, వడ్డెపల్లి రవి టికెట్ ఆశిస్తున్నారు. అద్దంకి దయాకర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. స్థానికంగా మిగిలిన నాయకులు నియోజక వర్గంలో అందుబాటులో ఉన్నారు. కోదాడ నియోజక వర్గంలో పద్మావతీఉత్తమ్ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పె ట్టడంలేదనే విమర్శిలు వినిపిస్తున్నాయి. 100 పడకల ఆసుపత్రి, సాగర్ ఎడమకాల్వ ఎత్తి పోతల పథకాలు నేటికీ మంజూరు కాలేదు. కానీ కార్యక్రమాలకు మాత్రం హాజరవుతున్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్‌నగర్‌లో ఎలాంటి గ్రూపులు లేవు. ఇతర నాయకులు టికెట్ ఆశించే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తం మీద వచ్చేసారి ఎన్నికల్లో టికెట్ ఎవరికి లభించినా మద్దతు మాత్రం అందరూ ఇవ్వాలనే అభిప్రాయానికి వచ్చారు.

సమాచారం



● యాదాద్రి

ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● సాగర్

నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం: 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 541.30 (అడుగులు)
(191.04 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : 7029 క్యూసెక్కులు
కుడి కాల్వ : 9354 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం: నిల్
ఎస్ఎల్‌బీసీ : 2200 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్ : 4398 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 23101 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 1167 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం: 869.80అడుగులు



● మూసీ

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 645 అడుగులు
ఇన్‌ఫ్లో : 20 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 635 క్యూసెక్కులు



● పులిచింతల

పూర్తిస్థాయి నిల్వ: 45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.66 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 592 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 2391 క్యూసెక్కులు



● శాలిగౌరారం

పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు
ప్రస్తుత నీటి మట్టం 20 అడుగులు

పనులు డొల్ల...

మిషన్ కాకతీయ గుల్ల!

- మొదటి, రెండో విడతలో 274 పనులు పెండింగ్
- మూడో విడతలో కొనసాగుతున్న 723 పనులు
- పలు చెరువుల పునరుద్ధరణలో అక్రమాలు
- ఒక్క కేసు కూడా నమోదు చేయని ఐబీ అధికారులు
- కాకి లెక్కలతోనే సరి

నల్లగొండ, జనవరి 1 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనుల్లో అక్రమాలతో లక్ష్యం నెరవేరకపోగా కోట్ల రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయి. భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు వారానికి ఒక్కసారైనా మిషన్ కాకతీయపై సమీక్ష నిర్వహిస్తూ పనుల వేగం, నాణ్యతపై దృష్టి సారిస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తోంది. 2014-15లో తొలి విడత చేపట్టిన పనుల్లో ఇంకా 5 చెరువుల పనులు మిగిలే ఉన్నాయి. ఏటా వర్షాకాలానికి రెండు నెలల ముందు పనులు చేపట్టడం, ఆ పనులు కూడా సరిగా పూర్తి చేయకపోవడం, ఇంతలో వానలు కురిస్తే వాటిని నిలిపివేయడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు చేపట్టిన పనిని గుర్తించడం కష్టం. అయితే పనులు పూర్తి చేశామని, వర్షం కారణంగా మళ్లీ పూడికతో చెరువు నిండిందని తప్పుడు సమాచారం ఇస్తూ కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారు. దానికి సహకరించేందుకు వారు అధికారులను మచ్చిక చేసుకుంటున్నారు.

ఉమ్మడి జిల్లాలో మూడు విడతల్లో...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు విడతల్లో మిషన్ కాకతీయ పనులు సాగాయి. తొలి విడతలో 843 చెరువులకు రూ.334 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించింది. వాటిలో 830 చెరువులకు టెండర్లు పిలిచి, 807 చెరువులకు అగ్రిమెంటు చేశారు. 802 చెరువుల పనులు పూర్తికాగా, 5 చెరువుల పనులు యాదాద్రిలో ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. రెండో విడతలో 1063 చెరువులకు రూ.454.33 కోట్లతో పరిపాలనా ఆమోదం పొందగా, 1062 చెరువులకు అగ్రిమెంటు చేశారు. అందులో 1060 పనులు చేపట్టగా, 791 పనులు పూర్తి కాగా, 269 చెరువుల పనులు కొనసాగుతున్నాయి. కాగా మిగిలిన పనులు ఎప్పటికి పూర్తవుతాయో అధికారుల వద్ద కూడా సమాచారం లేదు. మూడో విడతలో 951 చెరువుల్లో పునరుద్ధరణకు ప్రతిపాదనలు చేయగా, 866 పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. అందులో 858 చెరువులకు టెండర్లు పిలవగా, 829 చెరువులకు అగ్రిమెంటు చేశారు. 823 చెరువుల పనులు జరుగుతున్నాయి. నాలుగో విడతలో 565 చెరువులకు ప్రతిపాదనలు పంపి, రూ.319.77 కోట్లతో నివేదికలిచ్చారు. వాటికి ఈ నెలాఖరులోగా అనుమతులు రాగానే ఈ నెల తొలి వారంలో పనులు ప్రారంభించనున్నారు.

సకాలంలో పనులు ప్రారంభంకాక..

చెరువుల పునరుద్ధరణ పనులు ప్రతిసారి ఆలస్యంగా ప్రారంభమవుతున్నాయి. వర్షాకాలం సమీపించే సమయంలో టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్లు సకాలంలో పనులు మొదలు పెట్టకపోవడంతో పనులన్నీ అర్థాంతరంగా ఆగడం లేదా, జాప్యం చోటుచేసుకోవడం జరిగింది. తొలి, రెండో, మూడో విడతలోని కొన్ని చెరువుల పనులు ఇంకా సాగుతుండటం అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణం. ఇక తాజాగా, ప్రభుత్వం ఈ నెల మొదటి వారంలోనే పనులు ప్రారంభించాలని ఆదేశించడంతో టెండర్లను సకాలంలో పిలవడమే గాక అగ్రిమెంట్లను వెనువెంటనే చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంది. పనులు సకాలంలో ప్రారంభమైతేనే ఆశించిన స్థాయిలో వేగంగా సాగి వర్షాకాలం నాటికి పునరుద్ధరణ పూర్తయి వర్షం, వరద నీరు నిల్వ ఉండే అవకాశం ఉంది.



తిప్పర్తి మండలంలోని పజ్జూరు గ్రామంలో అక్రమాలు చోటు చేసుకున్న చెరువు ఇదే...

అక్రమాలు జరిగినా...

నల్లగొండ నియోజకవర్గంలోని తిప్పర్తి మండలం పజ్జూరు గ్రామంలో మూడో విడత చేపట్టిన చెరువు పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా మట్టి తవ్వకాలు చేసిన కాంట్రాక్టర్ మరో రోడ్డు పనుల కాంట్రాక్టు కూడా చేశాడు. గడ్డికొండారం-కొర్వోనిగూడెం రోడ్డు పనులను చేపట్టిన అతడు పజ్జూరు పెద్ద చెరువు నుంచి తీసుకెళ్లిన మట్టి పోశాడు. చెరువులో కొంత మట్టి తవ్వి మిషన్ కాకతీయ పనులు పూర్తయినట్టు బిల్లులు పెట్టుకున్నాడు. అదే విధంగా రోడ్డు పనుల కోసం మట్టి కొనుగోలు చేసినట్టు చూపి మరో బిల్లు పెట్టాడు. అధికారుల సూచనల మేరకు చెరువులో మట్టి తవ్వాల్సి ఉండగా, రోడ్డు కోసం తవ్విన మట్టినే చూపి పని పూర్తయినట్టుగా అధికారులను మచ్చిక చేసుకున్నాడు. ఇక చండూరు మండలం నెర్మట, దోనిపాముల గ్రామాల్లో ఉపాధి పనుల కోసం తవ్విన గుంతలను లెవల్ చేసి మిషన్ కాకతీయ కింద బిల్లులు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా జిల్లాలో చెరువుల పనుల్లో అక్రమాలు జరిగినా అధికారులు పట్టించుకోకుండా కాగితాలపై కాకి లెక్కలు చూపారు. అంతేగాక అక్రమాలకు పాల్పడిన ఏ ఒక్క కాంట్రాక్టర్‌పై కేసులు పెట్టిన దాఖలాలు గానీ, రికవరీ గానీ చేయకపోవడం గమనార్హం.

యాదాద్రిలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు



వటపత్రశాయి అలంకారసేవకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్, జనవరి 2 : యాదాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం లక్ష్మీనారసింహుడిని బాలకృష్ణుడిగా అలంకరించి వటపత్రంపై పవళింపజేసి సేవోత్సవాన్ని నిర్వహించారు. అర్చకబృందం, వేదపండితుల, రుత్వికస్వాములు వేదమంత్రోచ్ఛరణలు.. నాలాయర దివ్య ప్రబంధ పఠనాలు.. మంగళవాయిద్యాల మధ్య అలంకార సేవోత్సవం వైభవంగా జరిగింది. సృష్టికి మొదలు భగవానుడు సమస్త ప్రకృతిని, జీవరాశిని తన ఉదరములో దాచుకుని తన కాలి బొటన వ్రేలును నోటిలో పెట్టుకుని సమస్తజీవరాశికి అమృత బిందువులను ప్రసాదించిన తీరును ఆచార్యులు భక్తులకు వివరించారు. లక్ష్మీనృసింహుడిని పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి వటపత్రంపై శయనించిన చిన్ని కృష్ణుడిని పుష్పాలంకృతమైన పల్లకి సేవలో భక్తులు సేవించారు. సాయంత్రం వేళ దివ్యప్రబంధ పారాయణాలు, నిత్య పూజలు చేపట్టిన అర్చకులు స్వామిని పరమపదనాథుడిగా అలంకరించి బాలాలయంలో ఊరేగించారు. ఆళ్వారాదులు పరమపదనాథుడిని (వైకుంఠనాథుడిని) స్తుతించిన దివ్యప్రబంధ పాశుర పఠనం చేస్తూ రుత్వికులు, అర్చకబృందం చేపట్టిన ఈ వేడుకలు ఆద్యంతం భక్తిభావంగా సాగాయి. ఈ వైదిక పర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నర్సింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, వేద పండితులు, అర్చకులు నిర్వహించారు. ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఈవో ఎన్.గీతారెడ్డి పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడు ఆంజనేయుడుకి ఆకుపూజ

యాదాద్రిక్షేత్రంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయుడుకి ఆకుపూజ, లక్ష్మీనృసింహుడికి నిత్య పూజా పర్వాలు వైభవంగా జరిగాయి. వేకువజామున స్వయంభువులను కొలిచిన పూజారులు బాలాలయంలో కవచ మూర్తులను హారతి నివేదించారు. ఉత్సవ మండపంలో లక్ష్మీనృసింహుడి ఉత్సవమూర్తులను అభిషేకించి అర్చించారు. కొండపైన పుష్కరిణి వద్ద కొలువైన క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామిని పంచామృతాలతో అభిషేకించి సింధూరం, వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. ఆంజనేయుడు సహస్రనామ పఠనంతో తమలపాకులతో నాగవల్లీ దళార్చనలు జరిపారు. బెల్లం పానకం, వడపప్పు, బూరెలు, అరటి పండ్లను నివేదించి భక్తులకు వితరణ చేశారు. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి నిత్య పూజలు జరిగాయి. అదేవిధంగా పాతగుట్ట ఆలయంలో అర్చక బృందం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి విశేషార్చనలు జరిపారు.

వైభవంగా శ్రీ వ్రతపూజలు

స్వామివారి సన్నిధిలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఆలయ మండపంలో ఆండాళ్ అమ్మవారికి స్నపన తిరుమంజనాలు జరిపి తిరుప్పావై పాశుర పఠనం చేశారు. దేవస్థాన ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు గోదాదేవి తన పద్దెనిమిదో పాశురంలో నందగోపుని కోడలైన నీళాదేవి మేల్కొలిపి శ్రీకృష్ణ పరమాత్మను ద్వారములు తెరవమని ప్రార్థిస్తుందని భక్తులకు వివరించారు. పొంగళి ప్రసాదాల నివేదన అనంతరం మహిళా భక్తులు మంగళ హారతులు పాడారు.

నిత్య ఆదాయం రూ.7.71లక్షలు...

స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.7,17,126 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.36,340, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.43,350, వ్రతపూజల ద్వారా రూ.38,000, కల్యాణకట్ట ద్వారా రూ.18,000, గదుల విచారణశాఖ ద్వారా రూ.37,170, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.3,57,710, శాశ్వతపూజల ద్వారా రూ.10,116 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

జిల్లా కేంద్రం సుందరీకరణ పనులకు మోక్షం

● మొదటి దఫాలో రూ.3.70కోట్ల వ్యయంతో పనులు
● డివైడర్, సెంట్రల్‌లైటింగ్ నిర్మాణాలకు నేడు శంకుస్థాపన
● మొత్తం పనుల వ్యయం రూ.18.50కోట్లు
● నెరవేరుతున్న సీఎం హామీ..

భువనగిరి టౌన్, జనవరి 2 : జిల్లా కేంద్రం భువనగిరి పట్టణ సుందరీకరణ పనులకు సంవత్సర క్రితం సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీకి మోక్షం లభించింది. పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మొదటి దఫాగా రూ.3.70 కోట్ల వ్యయంతో చేపడుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు బుధవారం శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు హెచ్ఎండీఏ, మునిసిపల్, ఆర్అండ్‌బీ అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు. దీంతో రూ.18.50కోట్ల వ్యయంతో ప్రతిపాదించిన పట్టణ ప్రధాన రహదారి విస్తరణపై నెలకొన్న అనుమానాలు తొలిపోయాయి. ప్రతిపాదిత పనులన్నీ పూర్తయితే పట్టణం రూపుమారడం ఖాయమని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మొదటిదఫాలో చేపడుతున్న పనులను నాలుగు నెలల్లో పూర్తిచేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నట్లు అధికారులు తెలిపారు.

రూ.2.65 కోట్లతో డివైడర్ నిర్మాణం

పట్టణంలోని హైదరాబాద్-వరంగల్ రహదారిపై బైపాస్‌చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు రూ.2.65కోట్ల వ్యయంతో 4 కిలోమీటర్ల పొడవు, 5 ఫీట్ల వెడల్పు, 4ఫీట్ల ఎత్తుతో సీఆర్ఎస్ విధానంలో గ్రానైట్ రాళ్ళతో డివైడర్‌ను నిర్మిస్తారు. డివైడర్ మధ్యభాగంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. పచ్చదనం కోసం పూల మొక్కలు, గ్రాస్, తదితర మొక్కలను పెంచుతారు.

రూ. కోటి 5లక్షలతో సెంట్రల్ లైటింగ్

డివైడర్ నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే రూ. కోటి 5లక్షల వ్యయంతో ఆధునిక డిజైన్‌తో కూడిన సుమారు 350సెంట్రల్ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేస్తారు. వాటికి ఎల్ఈడీ లైట్లను బిగిస్తారు. చౌరస్తాల వద్ద అదనపు లైట్లను బిగిస్తారు.


పట్టణంలో ప్రస్తుతమున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్

తదుపరి చౌరస్తాల విస్తరణ

రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మొదటి దఫాలో చేపట్టిన డివైడర్, సెంట్రల్ లైటింగ్ పూర్తయిన అనంతరం చౌరస్తాల విస్తరణ పనులను చేపడతారు. గతంలో ప్రతిపాదించిన మేరకు హైదరాబాద్, జగదేవ్‌పూర్, వినాయక, పాత బస్టాండ్ చౌరస్తాల విస్తరణకు టెండర్లు పిలిచి పనులు అప్పగిస్తారు. తదుపరి దశలో 100ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులు చేపడతారు. చివరిదశలో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేస్తారు. పనులన్నీ సకాలంలో పూర్తి చేస్తామని హెచ్ఎండీఏ అధికారులు పేర్కొంటున్నారు.

నిధులు, పనులు హెచ్ఎండీ పర్యవేక్షణలోనే

పట్టణ సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులు హైదరాబాద్ మెట్రోడెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) పర్యవేక్షణలోనే కొనసాగుతాయి. ఇందుకు అవసరమైన నిధులను 18.50 కోట్లను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన కృషి మేరకు మునిసిపల్ మంత్రి కేటీఆర్ చొరవతో హెచ్ఎండీఏ మంజూరు చేసింది. ప్రతిపాదిత పనులు పూర్తయితే పట్టణం నూతన శోభను సంతరించుకోవడంతో పాటు ట్రాఫిక్ సమస్య తీరనుంది. అదే సమయంలో పనులతో చిరువ్యాపారులకు ఆటంకం ఏర్పడే అవకాశాలున్నాయి. రహదారి విస్తరణతో సుమారు 350 ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలు, భూములకు కొంతమేర నష్టం కలుగనుంది.

శంకుస్థాపనకు రానున్న ప్రముఖులు

సీఎం హామీ మేరకు చేపడుతున్న రహదారి అభివృద్ధి పనులకు బుధవారం బైపాస్ చౌరస్తా వద్ద శంకుస్థాపన చేయనున్నారు. ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, హెచ్ఎండీఏ ఎస్ఈ గంగిరెడ్డి కార్యక్రమానికి రానున్నారు. శంకుస్థాపన పనులను మంగళవారం మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, హెచ్ఎండీఏ ఈఈ చంద్రశేఖర్, ఆర్అండ్‌బీ డీఈ సత్యనారాయణరెడ్డి, మునిసిపల్ డీఈ ఆర్ పట్టాభి, టీపీవో నర్సింహారెడ్డి పరిశీలించారు.


శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్ , కమిషనర్ తదితరులు

సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు రూ.385 కోట్లు అవసరం

● నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనితా రామచంద్రన్

యాదాద్రి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు కింద గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లు, బునాదిగాని తదితర మూసీ కాలువల వెడల్పు కోసం అవసరమైన భూసేకరణ పరిహారం చెల్లింపుల కోసం రూ. 385 కోట్లు అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితా రామచంద్రన్ కోరారు. మంగళవారం సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి జోషీ సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణపై కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ వేగవంతంగా జరుగుతున్నట్టువివరించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి జోషి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు ప్రాజెక్టుల భూసేకరణకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఇప్పటి వరకు జరిపిన భూసేకరణ, కేటాయించిన నిధులు, జరిగిన వ్యయంపై నిర్దేశిత ప్రొఫార్మాలో నివేదిక అందించాలన్నారు. ప్రాజెక్టుల భూసేకరణకు అధికారుల ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమావేశంలో జేసీ రవినాయక్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఆలె ప్రియాంక, ఆర్డీవో ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అనితా రామచంద్రన్ (ఇన్ సెట్) పాల్గొన్న అధికారులు

సీఎం కేసీఆర్‌కు జిల్లా నేతల శుభాకాంక్షలు

యాదాద్రి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతలు మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ ప్రగతి భవనలో మంత్రి జగదీ‌ష్‌రెడ్డితో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ప్రభుత్వవిప్ గొంగిడి సునీత, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కె.ప్రభాకర్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్‌తో పాటు ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి ఉన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన టీఆర్ఎస్ ముఖ్య నాయకులు సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి యోగక్షేమాలు తెలుసుకున్న సీఎం ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.


ప్రగతిభవన్ లో సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉమ్మడి జిల్లాకు చెందిన టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు

సంక్షిప్తం


పోటీలు ప్రారంభిస్తున్న అమరేందర్‌గౌడ్

వెంకటస్వామి స్మారక టీ-20లీగ్ జిల్లా జట్టు ఎంపిక

భువనగిరి టౌన్, జనవరి 2 : మాజీ కేంద్రమంత్రి జి.వెంకటస్వామి స్మారకార్థం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జి.వివేక్ సహకారంతో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ లీగ్ పోటీలో పాల్గొనే జిల్లా జట్టును మంగళవారం భువనగిరిలో ఎంపిక చేశారు. మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ ఎంపిక పోటీలను ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ల కార్యదర్శులు కొలుపుల అమరేందర్, నాయిని శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఎంపికను నిర్వహించారు.


ప్రతిభ చూపిన విద్యార్థులు

జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో జీనియస్ విద్యార్థుల ప్రతిభ

భువనగిరి టౌన్, జనవరి 2 : స్థానిక జీనియస్ హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపారు. వలిగొండలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరిలో పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం కరస్పాండెంట్ జి.సూర్యనారాయణరెడ్డి, డైరెక్టర్ పి.శ్రీధర్, ప్రిన్సిపాల్ ఆర్‌వీ రామన్ అభినందించారు.


డైరీ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

డైరీ ఆవిష్కరణ

భువనగిరి టౌన్, జనవరి 2 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) 2018 సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ అనితారామచంద్రన్ మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. పాఠ్యాంశాల బోధన, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి టీపీయూఎస్ చిత్తశుద్ధి చూపాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఆలె ప్రియాంక, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏళ్ల అనంతరెడ్డి,పోశం కృష్ణమూర్తి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నీవీ శ్రీనివాస్, మహేష్, మల్లారెడ్డి, రవీందర్, సంతోష్, యాదగిరి, ప్రభాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.


బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయం



ఆహ్లాదం

నందనవనం

» ఆహ్లాదం పంచుతున్న పచ్చదనం » కట్టిపడేస్తున్న కళాకృతులు » ప్రకృతి కోవెలగా బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయం





కార్యాలయంలోని తీగ జాతిమొక్కల పెంపకం, కార్యాలయ గదులు వెంట పచ్చదనం

బీబీనగర్, జనవరి 2 : నందనవనం... అదో బృందా వనం... ఇంకోచోట పూల వనం... మరో చోట కళానైపుణ్యం.. అదేచోట సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనం. ఇంకాస్త ముందుకెళ్తే ఆకట్టుకునే పచ్చదనం. చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతున్న సుందరమణిహారం. మరెక్కడో కాదు.. బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయం. కార్యాలయ ఆవరణలోకి అడుగు పెట్టగానే తీరొక్క పూలమొక్కలు నవ్వుతూ పలకరి స్తాయి. పచ్చదనం ప్రేమ వాత్సాల్యాలతో ఆహ్వానిస్తాయి. ఒక్క మాటలో చెప్పాలంటే తహసీల్దార్ కార్యాలయానికి వచ్చేవారికి మనసుకు ఉల్లాసాన్ని కలిగిస్తుంది. ఏడాదిన్నర క్రితం కనీసం ప్రహరీ కూడా లేని దయనీయ స్థితిలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం నేడు పచ్చదనానికి ఆనవాలుగా మారింది. ఈ ఘనత తహసీల్దార్ అశోక్‌రెడ్డికే దక్కుతుంది. ఆయనో ప్రకృతి ప్రేమికుడు. మనం శుభ్రంగా ఉంటే సరిపోదు. మన పరిస రాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నది ఆయన సంకల్పం. నల్లగొండ నుంచి బీబీనగర్ తహసీల్దార్‌గా ఏడాదిన్నర క్రితం బదిలీపై వచ్చిన తొలి రోజుల్లో కార్యాలయ పరిస్థితి అధ్వా నంగా ఉండేది. వెలసిన గోడలు.. ఊదిన కిటికీలు... దండాలుగా వేలాడే కరెంటు తీగలు, కనీస అవసరాలకు నోచుకోని పరిస్థితి. అశోక్‌రెడ్డి విధుల్లో చేరిన నెలరోజుల్లోనే కార్యాలయాన్ని సుందరీకరించాలని సంకల్పించారు. అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఇందుకు దాతల నుంచి విరాళాలు సేకరించి.. సుమారు రూ.20 లక్షలకు పైగా వ్యయంతో కార్యాలయ రూపురేకలు మార్చేశారు. చుట్టూ ప్రహరీ, పరిసరాల పచ్చదనం, పూలమొక్కలు, తీగజాతి కూరగాయ మొక్కలు, నీటి కొలనులు, పక్షులకోసం పిచ్చుక గూళ్లు, ప్యూరిఫైడ్ వాటర్‌ఫిల్టర్, సిబ్బందికి సౌకర్యంగా గదులు, విశాలమైన పార్కింగ్ సందర్శకుల కోసం ప్రత్యేక గదులు ఇలా సకల సౌకర్యాలను సమకూర్చారు. కార్యాలయంలో జాతీయ నాయకుల ఫొటోలు, గోడలపై స్ఫూర్తినిచ్చే నినాదాలు, ఆకట్టుకునే కళాకృతులు, తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే కళానైపుణ్యం, కార్యా లయాన్ని సందర్శించిన వారిని కళ్లు తిప్పుకోకుండా కట్టిపడేస్తాయి. కార్యాలయాన్ని ఓ నందనవ నంగా తీర్చిదిద్దిన తహసీల్దార్ అశోక్‌రెడ్డి కార్య దీక్షతకు, నిబద్ధతను చూసి ప్రజలు, అటు అధికా రులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



నేను ప్రకృతి ప్రేమికుడిని

నేను ప్రకృతి ప్రేమికుడిని చిన్నతనం నుంచి నాకు పచ్చదనం పరిశుభ్రతలపై ఎక్కువ దృష్టి సారించేవాడిని. మనం శుభ్రంగా ఉండడమే కాకుండా నివసించే ఇల్లు, పనిచేసే కార్యాలయం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మా తండ్రిగారు, చదువుకునే రోజుల్లో గురువులు చెప్పేవారు. నాటి వారి మాటలు నన్ను ప్రభావితం చేశాయి. అందుకే ఇంటితోపాటు కార్యాలయాన్ని పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తపన నాలో దృఢంగా ఉంది. నేను ఎక్కడ పనిచేసినా అక్కడి కార్యాలయాలను దాతల సహకారంతో సుందరీకరించాను. కార్యాలయ నవీకరణకు అవసరమైన కార్యాచరణ రూపొందించి.. దాతలకు వివరించాను. అందుకు వారు మంచి మనసుతో ముందుకు వచ్చి తమకు తోచిన సాయం అందించారు. వారికి నా కృతజ్ఞతలు.

- అశోక్‌రెడ్డి తహసీల్దార్, బీబీనగర్





కార్యాలయంలో ఆవరణలో పూల మొక్కల పెంపకం, ప్రహరీ వెంట పూల మొక్కలు

ఆచరణీయం



గతేడాది ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. దీంతో ఈ ఏడాదైన ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు కసరత్తులు మొదలు పెట్టాయి. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను సానపడుతున్నారు. వారి ప్రయత్నాలు ఫలించి ఆశించిన మేర ఫలితాలు వస్తాయోలేదో వేచి చూడాల్సిందే.

మోగింది..

పరీక్షల గంట

» పది, ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల
» ఫిబ్రవరిలో ఇంటర్, మార్చిలో పది పరీక్షలు
» మొదలైన ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్లు

పాలకవీడు, జనవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం పరీక్ష ల నిర్వాహణకు గంట మోగించింది. పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వాహణ తేదీలను విద్యాశాఖ ప్రకటించడంతో విద్యా సంస్థలు ప్రణాళికలు తయారుచేసుకుని సంసిద్ధమవుతున్నాయి. పాఠశాల బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణలో మార్పులు చేసుకుంటున్నారు. అధికారులు కూడా మెరుగైన ఫలితాల కోసం కసరత్తులు ప్రారంభించారు. మార్చి 15 నుంచి 10వ తరగతి పరీక్షలు, ఫిబ్రవరి మొదటి వారంలో ఇంటర్ ప్రాక్టికల్స్, ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు, నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం ఇటీవల షెడ్యూ ల్‌ను ప్రకటించింది. దీంతో సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సిలబస్‌ను పూర్తి చేసి రివిజన్ చేసేందుకు ఉరుకులు పరుగులతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు, ప్రణాళికలు చేసుకుంటున్నారు.

జిల్లాలో 75 కళాశాలలు...

జిల్లాలో ఇంటర్ కళాశాలలు మొత్తం 75 ఉన్నాయి. అందులో 7 ప్రభుత్వ కళాశాలలు, 53 ప్రైవేటు కళాశాలలు, 4 సోషల్ వెల్ఫేర్ కళాశాలలు, 1 ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల, 1ఎయిడెడ్ కళాశాల, 9 మోడల్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 20వేల మంది పైగా విద్యనభ్యసిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మొత్తం 250 ఉన్నాయి. ఇందులో పదో తరగతిలో మొత్తం 7000మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గతేడాది మాదిరిగానే పది పరీక్షలకు సుమారుగా 7000మంది విద్యార్థులు పైగా హాజరయ్యే అవకాశం ఉందని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

ప్రత్యేక తరగతుల నిర్వాహణ...

పదో తరగతి పరీక్షలకు పాఠశాలలో కసరత్తు మొదలైంది. స్టడీఅవర్‌లు, మాదిరి పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే కొన్ని ప్రభు త్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. వెనుకపడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా బోధిస్తున్నారు. వీరికోసం పాఠ్యాంశాలను ఒకటికి రెండు సార్లు పునరావృతం చేయిస్తున్నారు.

ఇంటర్‌లో కోలాహలం..

ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు కావడంతో కోలాహలం మొదలైంది. పరీక్షలకు విద్యార్థులకు సంసిద్ధం అవుతున్నారు. డిసెంబర్ చివరి నాటికి సిలబస్ పూర్తి చేయాలని ఆయా కళాశాలల పిన్సిపాళ్లకు ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలు జారిచేసింది. దీంతో ఆదేశాలకనుగుణంగా సిలబస్ పూర్తి చేయడానికి కళాశాలల్లో ప్రత్యేక బోధన, ప్రత్యేక తరగతుల నిర్వాహణల్లో మార్పులు, చేర్పులు చేసుకుంటున్నారు. ఫిబ్రవరిలో ఇంటర్ ప్రాక్టికల్స్, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రతి రోజు సాయంత్రం సమయాల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు.

విద్యాసంస్థలు ఉరుకులు పరుగులు

ప్రభుత్వం పరీక్షల తేదీ ప్రకటించడంతో ఉపాధ్యాయులు, అధికారులు, యాజమాన్యం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. పరీక్ష నిర్వాహణ ఒక సవాలైతే మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రంలో, జిల్లాలలోను మంచి స్థానంలో నిలవడం మరో సవాల్‌గా తీసుకుంటున్నారు. గతేడాది పది, ఇంటర్‌లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదు. దీంతో ఈసారి మెరుగైన ఫలితాలు సాధించాలనే పట్టుదలతో అధికారులు కృషిచేస్తున్నారు. దీనికోసం ముందుగా డిసెంబర్ నాటికి సిలబస్ పూర్తి చేసుకొని జనవరి నుంచి ప్రత్యేక తరగతులు, స్టడీఅవర్లు, మాదిరి పరీక్షలు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొత్తం మీద విద్యార్థులు కేవలం చదువు మీదనే దృష్టిపెట్టాలని, అత్యధిక శాతం ఫలితాలు రాబట్టాలని అధికారులు సూచిస్తున్నారు.





ఉత్తమ ఫలితాల సాధనకు కృషి..

ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభం కానున్నాయి. ముందస్తు ప్రణాలికతో విద్యార్థులను సిద్ధం చేస్తున్నాం. ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషిచేస్తున్నాం.

- రుద్రంగి రవి, డీఐఈవో సూర్యాపేట



ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం..

పదో తరగతి పరీక్షలు మార్చిలో ఉండటంతో ప్రత్యేక తరగతులు, స్టడీఅవర్లు, మోడల్ పరీక్షల నిర్వహణలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. జాన్‌పహాడ్, తదితర ప్రభుత్వ పాఠశాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులను గుర్తిం చి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

- సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, జాన్‌పహాడ్



ప్రణాళికాబద్ధంగా చదువుతున్నాం..

ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. ముందుగానే ప్రణాళిక తయారుచేసుకుని చదువుతున్నాం. పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడానికి కృషిచేస్తున్నాం.

- హేమ, ఇంటర్ విద్యార్థిని



కష్టపడి చదువుతున్నాం..

పదో తరగతి పరీక్షలు దగ్గర పడటంతో కష్టపడి చదువుతున్నాం. సహ విద్యార్థులతో గ్రూప్ డిస్కర్షన్ ద్వారా సబ్జెక్ట్ ఎక్కువగా గుర్తుంటుంది. బాగాచదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి కష్టపడుతున్నాం.

- పూజిత, పదో తరగతి విద్యార్థిని

పాఠశాలే అమ్మఒడి

» ప్రైవేట్‌కు ధీటుగా విద్యాబోధన
» సొంత ఇంటిని తలపిస్తున్న పాఠశాల ఆవరణ

నూతనకల్, జనవరి 2 : ప్రభుత్వ పాఠశాలలంటే తల్లిదండ్రులు విద్యా బోధన సక్రమంగా ఉండదని ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్న నేటి తరుణంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన చేస్తూ ప్రశంసలు అందుకుంటున్న నూతనకల్ మండల పరిధిలోని మిర్యాల ఆవాస ప్రాంతమైన అల్లునూరు ప్రాథమిక పాఠశాల. ఇక్కడ 1నుంచి 5 తరగతుల వరకు 43మంది విద్యార్థులు ఉండగా, ముగ్గురు ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారు. గతేడాది ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టి 1, 2తరగతుల విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. పాఠ శాల ఉపాధ్యాయులు అక్కడే ఉంటూ ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారినుంచి చందాల రూపంలో పాఠశాలకు కంప్యూటర్, విద్యార్థులకు మంచినీటి కోసం పూరిఫైడ్ వాటర్‌ప్లాంట్, తరగతి గదుల్లో ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత విద్యార్థులు ప్లేట్లు, చేతులు కడుక్కోవడానికి నల్లాలు ఏర్పాటు చేశారు. పాఠశాల ఆవరణలో తెలంగాణకు హరితహారంలో నాటిన మొక్కలను ప్రతి విద్యార్థి దత్తత తీసుకుని పెంచుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ రకాల విద్యాబోధన కార్యక్రమాలను పాఠశాలలో సక్రమంగా అమలు చేస్తూ ప్రతి విద్యార్థికి చదవడం, రాయడంతోపాటు చతుర్విధ ప్రక్రియలు నేర్పిస్తున్నారు. అంతేకాకుండా ప్రాథమిక స్థాయి నుంచే ప్రతి విద్యార్థికి కంప్యూటర్ అవగాహన ఉండాలని కంప్యూటర్‌లో బేసిక్స్ నేర్పిస్తున్నారు. చిన్న గ్రామమైనప్పటికీ పాఠశాలను అమ్మ ఒడిలా తయారు చేసి విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని చెప్పవచ్చు. ప్రతి పాఠశాలలో ఇలాంటి కార్య క్రమాలు చేపడితే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.



అల్లునూరు ప్రాథమిక పాఠశాల

a ఆదర్శం



పాఠశాలలో ప్రహరీపై వేసిన పెయింటింగ్, నాటిన మొక్కలు



గ్రామస్థుల సహకారం మరువలేనిది

గ్రామంలో పాఠశాలకు సంబంధించి ఏ అవసరం వచ్చినా.. గ్రామస్థులు సమిష్టిగా సహకరించడం మరువలేనిది. గ్రామానికి చెందిన ప్రముఖులు వాటర్ ప్లాంట్, స్టాండ్, పాఠశాలకు కావాల్సిన ఫర్నీచర్, వస్తువులు అందిస్తున్నారు. విద్యార్థులను తనతోపాటు మరో ఇద్దరు ఉపాధ్యా యులు అన్ని అంశాల్లో తీర్చి దిద్దుతున్నాం.

- జిలకర చంద్రమౌళి, ప్రధానోపాధ్యాయుడు, నూతనకల్



ఆత్మ నివేదన కోసమే మాలధారణ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 2 : మనిషి అంతర్ముఖుడు కావడానికి ఇదో మంచి అవకాశం. తన బాహ్య క్రియత్వాన్ని అంతరంగిక అశాంతులను మండలం (41రోజులు) పాటు వదిలి సన్యాసి రూపంలో ఉండి ఇహ..పర భావనలో సైతం ఇష్ట దైవాన్ని ప్రార్థించడానికి దీక్షా సమయం ఉపయోగపడుతుంది. తెల్లవారు జామున మొదలుకుని రోజుకు మూడు పూటలా స్నానం, భగవతారాధన, ఒంటి పూట భోజనం, కటిక నేలపై నిద్ర, సత్యవాక్కు, మౌనదీక్ష యొక్క నియమాలు. ప్రతి దీక్షలోనూ స్వామివారికి లేదా అమ్మవారికి పంచామృతాభిషేకం చేయడం, ఫల పుష్పాదులతో పూజించడం, భక్తితో స్వామివారికి నివేదించడం రోజువారి పూజలతో నిత్యం భక్తితో స్మరించుకుంటూ సాగే దీక్షలు కార్తీకం నుంచి ధనుర్మాసం వరకు సాగుతాయి. ఈ సమయంలో మనకు ఏ వీధి చూసినా వివిధ మాలధారణలు చేసిన స్వాములే దర్శనమిస్తారు. వస్త్రాలు, బొట్లు, మాలలు, యాత్రస్థలాలు దైవాలు వేరైనా అన్ని దీక్షల పరమార్థం ఒక్కటే. ఆత్మ నివేదన, మనస్సుపై దేహంపై పట్టు సాధించి.. అంతరంగిక ప్రశాంతతను సంపాదించడం తమ కోరికలు సిద్ధించాలని, మానసిక ప్రశాంతతను ఇవ్వాలని, మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని దీక్షలు చేసేవారిలో ఎన్ని విభిన్న కోణాలున్నా.. వారి గమ్యం ఒక్కటే భిన్నత్వంలో ఏకత్వం. ఈ నేపథ్యంలో వివిధ దీక్షల విశిష్టతల గురించి గురుస్వాములు తెలియజేస్తున్నారు.

మాల ధారణలు : శివుడి ఆశ్రువులు నుంచి రాలిన కనుక రుద్రాక్షలతో చేసినమాలలను శివస్వాములు, ఆంజనేయస్వాములు ధరిస్తారు.



అయ్యప్పదీక్ష మహా మహిమాన్వితం

అయ్యప్పదీక్ష బూని శబరిమలై వెళ్లాలను పట్టుదల రోజురోజుకూ అధికమవుతుంది. నల్లటి దుస్తులు, మెడలో తులసిమాల, నుదుట చందనం ధరిస్తారు. మకర సంక్రాంతి పర్వదినాన అక్కడకు చేరుకుని జ్యోతి దర్శనం తర్వాత మాల విరమణ చేయడం ఆచారం. భక్తులు ఎక్కువవడంతో ఆలయ నిర్వాహకులు ఏడాదిలో మూడుసార్లు దేవాలయం తెరవడంతో స్వాములు మూడు పర్యాయాల్లో ఎప్పుడైనా దర్శించుకునే అవకాశం కల్పించారు. (పడిపూజ, మెట్లపూజ, జ్యోతి దర్శనం) శబరికి వెళ్లి మాలావిరమణ చేస్తారు.

- గంగపురం వెంకటేష్, అయ్యప్పస్వామి

శివదీక్షలు : శివదీక్షలో గోధుమవర్ణం దుస్తులు మెడలో రుద్రాక్షమాల, నుదుట విభూతి, చందనంతో కూడిన బొట్టు ధరించిన శివస్వాములను చూచినంతనే పాపాలు హరిస్తామని నమ్మకం ఉంది. 41రోజులు శివుడికి ఇనత్యం అభిషేకాలతో కొలిచిన వారికి కోరినంత పుణ్యం లభిస్తుంది. కార్తీక మాసం, మాఘమాసంలో మాలధారణ చేసి మహా శివరాత్రికి ఇరుముడి ధారణతో శ్రీశైలం చేరి దీక్ష విరమిస్తారు.

భవానీ దీక్ష : అమ్మలగన్న అమ్మ మహిషాసుర మర్ధిని విజయవాడ కనకదుర్గమ్మ కటాక్షం కోసం భవానీ మాలను ధరిస్తారు. ఎర్రటి దుస్తులు ధరించాలి. మాలధారణ చేసిన ఎవరినైనా భవానీ అని సంబోధించాలి. మాలధారణ చేసిన తర్వాత స్త్రీ దేవతా స్వరూపంగా భావిస్తారు. వీరు దుర్గాష్టమి రోజున అమ్మవారికి నైవేద్యం సమర్పించి మాలా విరమణ చేస్తారు. ఇవేగాక సుదర్శనమాల, షన్ముఖ మాల, గోవిందమాల, పళని సుబ్రహ్మణ్యస్వామి మాలలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో పెద్దగా ప్రాచుర్యం నోచుకోలేదు.



What do you do to start the slide show

Computer Awareness

1. Object Oriented Programming (OOP) is a _______philosophy:
a) Network b) Design
c) Data Type d) None of These

2. OOP uses a different set of programming languages than old procedural programming languages such as:
a) C b) Pascal c) Both of Above
d) None of These

3. One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:
a) Networks b) Modules
c) Data Slates d) None

4. Which among the following definitions are correct:
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above

5. Which one among the following is incorrect about 'class':
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These

6. ______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:
a) Object b) Inheritance
c) Class d) None of These

7. An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:
a) Object b) Interface
c) Package d) None of These

8. A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:
a) Inheritance b) Object
c) Package d) None of These

9. SRP stands for:
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These

10. OCP stands for:
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These

11. LSP stands for:
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These

12. DIP stands for:
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These

13. ISP stands for:
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These

14. OOP was practiced in the:
a) 1970s b) 1980s
c) 1960s d) None of These

15. Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:
a) 1930s b) 1960s
c) 1950s d) None of These

16. Full form of DOS:
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These

17. DOS file names are restricted to:
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These

18. OLE stands for:
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These

19. Which shows the name of file:
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These

20. Open, Print and Save display on:
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These

21. Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These

22. Presentations made on:
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These

23. Slides prepares in:
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These

24. Full form of DBMS:
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These

25. RDBMS means:
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These

26. Full form of WWW:
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These

27. Full form of IP:
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These

28. PPP stands for:
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These

29. URL is:
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These

30. KVM stands for:
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These

31. SAN refers to:
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These

32. Full form of COMPUTER is:
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These

33. COBOL is:
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These

34. Ctrl + A is for:
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These

35. Ctrl + S is for:
a) To Italic b) To Redo
c) To Save d) None of These

36. SIM means:
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These

37. CPU is:
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These

38. Cable TV network is example of:
a) MAN b) LAN
c) VAN d) None of These

39. RAM stands for:
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These

40. ROM stands for:
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These

41. Which device connects LAN to Internet :
a) HTML b) Bridge
c) Router d) None of These

42. Sending an E-mail is similar to:
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These

43. What do you do to start the slide show:
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These

44. To print the power point presentation, press:
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These

45. Shortcut key for Subscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

46. Shortcut Key for Superscript is:
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These

47. Shortcut Key for insert hyperlink in document is:
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These

48. We can detect spelling and grammar error by:
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These

49. Shortcut Key for font dialog box is:
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These

50. Shortcut Key for Find and Replace dialog box is:
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసబంధం ఉంటుంది
2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది

2. శీర్షికా పద్ధతిలో లోపం
1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
4) పైవన్నీ

3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
2) విద్యార్థికి విసుగు రావచ్చు
3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
4) మనో వైజ్ఞానికంగా తగినది

4. శీర్షికా పద్ధతిలో లాభం?
1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు

5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
1) మనో వైజ్ఞానిక ఆధారాలు
2) అభ్యసన అనుభవాలు
3) భాషా శైలి 4) విజయ జ్ఞానం

6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి

7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

8. కిందివాటిలో రచయిత లక్షణం?
1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
4) పైవన్నీ

9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
1) ఉపయోగితా సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
4) విరామ సమయ సద్వినియోగ సూత్రం

10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి

11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3

12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 140 మార్కులు
3) 110 మార్కులు 4) 120 మార్కులు

13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 1200 మార్కులు 2) 300 మార్కులు
3) 250 మార్కులు 4) 350 మార్కులు

14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 150 మార్కులు
3) 200 మార్కులు 4) 50 మార్కులు

15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 40 మార్కులు 2) 100 మార్కులు
3) 150 మార్కులు 4) 50 మార్కులు

16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి

17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
1) చారిత్రక 2) శీర్షిక
3) ఏక కేంద్ర 4) శాఖాంతర

18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజి సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
3) గెస్టాల్ట్ వాదం
4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏకకేంద్ర
3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి

20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్ర
3) రుతు క్రమ 4) సమైక్య

21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్రక
3) రుతు క్రమ 4) సమైక్య

22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందింపచేసే పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందింప చేసే పద్ధతి ఏది?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

25. COPES ముఖ్య ఉద్దేశం?
1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
2) మౌళిక భావనలను పెంపొందించడం
3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం

26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
1) లాటిన్ 2) గ్రీక్
3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం

28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) వెన్నింగ్ హామ్
3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్

30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
1) ఎన్ ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్నే దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
3) జాకబ్ సన్ 4) ఎడ్వర్ట్ విక్టర్

33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీభాయి పటేల్ కమిటీ-1977

34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
3) సామాజిక వనరుల సద్వినియోగం
4) చిన్న కుటుంబ భావన

35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
1) 80, 20 2) 20, 80
3) 70, 30 4) 50, 50

36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
1) 3 2) 5 3) 7 4) 10

37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
1) కొఠారి కమిషన్
2) మాధ్యమిక విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ

38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
1) కృత్య కేంద్రీకృత సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) అనుభవ సామర్థ్యం సూత్రం
4) వ్యవస్థీకరణ సూత్రం

39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరీక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం

40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
1) అనుభవ సామర్థ్య సూత్రం
2) వ్యవస్థీకరణ సూత్రం
3) దూరదృష్టి సూత్రం
4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
1) వ్యవస్థీకరణ సూత్రం
2) అనుభవ సామర్థ్య సూత్రం
3) మార్పునకు అనువుగా ఉండటం
4) ఏదీ కాదు

42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి

43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
1) ఏక కేంద్ర 2) చారిత్రక
3) ప్రక్రియ 4) శీర్షిక

44.అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి

45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి

46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
3) తార్కి పద్ధతి 4) చారిత్రక పద్ధతి

48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి

49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి


50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయిట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మర్రివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మర్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్అథ్మ ▶ ....
2. ర్నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్బ ▶ ....
4. అథ్మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!



1. ఎలుగుబంటి
2. BEAR
3. भालू

ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



చౌటుప్పల్


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో

మానసిక ప్రశాంతతోనే ఆరోగ్యవంతమైన జీవితం

చౌటుప్పల్ టౌన్, జనవవరి 2 : మానసిక ప్రశాంతతతోనే మానవుల ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడప వచ్చునని చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో మంగళవారం బ్రహ్మకుమారీస్ సంస్థ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్డీవో సూరజ్‌కుమార్, ఏసీపీ శ్రీరామోజీ రమేష్‌లు ఆవిష్కరించారు.

సమాచారం


మాట్లాడుతున్న ఎంఈవో రాములు

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి : ఎంఈవో

చౌటుప్పల్ టౌన్, జనవవరి 2: పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు కృషి చేయాలని చౌటుప్పల్ మండల విద్యాధికారి బి.రాములు కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో మంగళవారం పాఠశాల యాజమాన్య, అభివృద్ధి కమిటీ సభ్యులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.వెంకట్‌రెడ్డి, ఎస్.రమేష్, ఎం.జమదగ్ని, జి.రమేష్, కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చాలి

రామన్నపేట, జనవరి 2 : బహిరంగ మలవిసర్జన రహితంగా గ్రామాలను తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఈవోఆర్డీ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ కోరారు. మంగళవారం రామన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎన్ .మొగులయ్య అధ్యక్షతన జరిగిన ఓడీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 14వరకు గ్రామంలో 100 మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సుభద్ర జ్యోతి, ఉపసర్పంచ్ కూనూరు కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ

క్రీడలతో శారీరక దారుఢ్యం

చౌటుప్పల్ రూరల్, జనవరి 2 : క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికొల్లాసం కలుగుతుందని ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్ ఎస్ యూఐ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సంజయ్‌బాబు, గుండు మల్లయ్యగౌడ్, తాడూరి పరమేశ్ , సుర్వి నర్సింహ, ముమ్మడి నవీన్ , చెరుకు కృష్ణ. నీర్నెంల నవీన్ , నల్లబెల్లి వరుణ్, మణి, సతీష్, శ్రీకాంత్ , శశికాంత్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావనలు అలవర్చుకోవాలి

▸ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, జనవరి 2 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనలు అలవర్చుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దండు మల్కాపురం శివారులోని ఆంథోల్‌మైసమ్మ దేవాలయం, ఎల్లగిరిలో ఎల్లమ్మ దేవాలయాల్లో ఎమ్మెల్యే మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంథోల్ మైసమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిమ గల్ల దేవాలయంగా ఆంథోల్‌మైసమ్మ విరజల్లుతుందని కొనియాడారు. దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి దేవస్థాన చైర్మన్ జినుకల కృష్ణ, ఈవో చిట్టెడి వెంకట్‌రెడ్డి, ఊడుగు మల్లేష్ గౌడ్, జొన్నగంటి గోపాల్, రిక్కల సుధాకర్ రెడ్డి, బాలగోని నర్సమ్మ, చింతల దామోదర్ రెడ్డి, రిక్కల సత్తిరెడ్డి, రిక్కల భాస్కర్‌రెడ్డి, కంది లక్ష్మారెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు టికెట్టు నాకే : స్రవంతి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్రవంతి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 2 : మునుగోడు నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్టు నాకే వచ్చే అవకాశముందని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్ చార్జి పాల్వాయి స్రవంతి ధీమావ్యక్తంచేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మునుగోడు టికెట్టుకు సంబంధించి అధిష్టానం నుంచి నాకు హామీ ఉందని తెలిపారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు గుండు మల్లయ్య, ఎండీ.నయీంషరీఫ్, పాశం సంజయ్‌బాబు, అందె నరేష్ పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలని గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి పాల్వాయి స్రవంతి అన్నారు. మండలకేంద్రానికి చెందిన మానవత్వం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి, జన్మనిచ్చిన ఊరు అభివృద్ధికి గట్టు శంకర్ చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరికీ సహాయ, సహకారాలతో గ్రామాన్ని రాష్ట్ర, జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కుమార్, ట్రస్ట్ చైర్మన్ గట్టు శంకర్, నిర్వాహకులు గట్టు గిరి, గుండు మల్లయ్యగౌడ్, పాశం సంజయ్‌బాబు, ఎండీ.నయీంషరీఫ్, ముందుగుల బాలకృష్ణ, నరేష్, కృష్ణ, గుత్త ఈశ్వర్‌రెడ్డి, ప్రజ్ఞానాయక్, హేబ్, లోక్యానాయక్, ఎర్ర వెంకటేశం పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

వలిగొండ, జనవరి 2 : కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్ చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్య వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్యలు ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పోలెపాక జానకిరాములు, మాజీ సర్పంచ్ గంగపురం దేవాదీనం, నాయకులు ఉక్కుర్తి స్వామి, గంగదారి జంగయ్య, మాడుగుల గిరి, జూకంటి నర్సింహ, లక్ష్మీనర్సు, ప్రవీణ్, శివ, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న భారత వాసుదేవ్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 2 : చేనేత వృత్తి నైపుణ్యం కలిగి ఉన్నప్పటికీ సరైన గుర్తింపునకు నోచుకోని చేనేత కార్మికుల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన - పీఎంకేవీవై ద్వారా చేనేత కార్మికులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రికగ్నైజేషన్ ప్రోగ్రామ్ లెర్నింగ్ - ఆర్‌పీఎల్ వారి తర్ఫీదును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా భూదాన్‌పోచంపల్లి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్ అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచు తడ్క లతావెంకటేష్, ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ హ్యాండ్లూమ్ మార్కెట్ కాంప్లెక్స్ అధ్యక్షుడు బడుగు చండికేశ్వర్, పోచంపల్లి చేనేత టైఅండ్‌డై అసోసియేషన్ ప్రధానకార్యదర్శి భారత లవకుమార్, సంఘమిత్ర ప్రతినిధి పట్నం కృష్ణకుమార్, షార్ప్ సంస్థ ప్రతినిధులు కొంగరి సాయికృష్ణ, చింతకింది రమేష్, మంగళపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కలిసిన టీఆర్ఎస్ నాయకులు

సమస్యల పరిష్కారమే లక్ష్యం

భూదాన్‌పోచంపల్లి, జనవరి 2 : గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి మండల టీఆర్ఎస్ నాయకులు కల్సి గ్రామాల్లోని ప్రజా సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ చేరిన నాయకులు నోముల మాధవరెడ్డి, పగిల్ల రాంరెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్ ఉన్నారు.

మహిళా రైతుకు రైతురత్న అవార్డు

చౌటుప్పల్ రూరల్, జనవరి 2 : సేంద్రియ వ్యవసాయం సాగులో మంచి దిగుబడి సాధిస్తున్న చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామానికి చెందిన మహిళా రైతు వాకిటి రజితకు రాష్ట్ర ఉత్తమ రైతు రత్న అవార్డును అందజేశారు. డిసెంబరు 31న రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వ విద్యాలయంలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందజేశారు.

చేనేత రంగంపై సీఎం చేస్తున్న ప్రకటనలో అబద్ధాలు

రామన్నపేట, జనవరి 2 : చేనేత రంగంపై సీఎం కేసీఆర్ చెబుతున్న మాటలో వాస్తవం లేదని తెలంగాన చేనేత సంఘ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామ చేనేతకార్మిక సంఘ ప్రథమ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 50శాతం సబ్సిడీతో పట్టు, నూలు, రంగులు, రసాయనాలు కార్మికులకు ఇచ్చామని, తద్వారా కార్మికులు లబ్ధిపొందారని వారి జీవితాలు బాగుపడ్డాయని, ప్రకటించడంలో వాస్తవం లేదన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళి, రాష్ట్ర కమిటీ సభ్యులు గోశిక స్వామి పాల్గొన్నారు.

పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి

చౌటుప్పల్ టౌన్, జనవవరి 2 : చౌటుప్పల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని సర్పంచ్ బొంగు లావణ్యజంగయ్యగౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం సర్పంచ్ లావణ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పెద్ది కృష్ణ, ఎండీ.బాబా షరీఫ్, బత్తుల విప్లవ్‌కుమార్, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
11.30,1.30,7.45,10.45
10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN 10.45,1.40,7.35,10.15
ASIAN ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెంం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హుసునా పర్తి
లక్ష్మిశ్రీనివాస - ములుగుఘనా పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమానా పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచా కంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు


ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్





లక్ష్మీకళ సినిప్రైడ్ ఎ/సి - మూసాపేట్
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర

రామ్ 70 ఎంఎం ఎ/సి - వరంగల్	వెంకటేశ్వర - తొర్రూర్
రాజా డీలక్స్ - కరీంనగర్	అశోక 70 ఎ/సి - కల్వకుర్తి
వెంకటాద్రి - మహబూబ్‌నగర్	శాంతి 70 - మరిపెడ
వెంకటేశ్వర - నల్గొండ	వెంకటరమణ - జడ్చర్ల
గణేష్ 70 ఎ/సి - ఆదిలాబాద్	వెంకటేశ్వర - తిరుమలగిరి
రంగ 70 ఎ/సి - వనపర్తి	సాయికృష్ణ 70 - పరిగి
మహేశ్వరి - నారాయణపేట	శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
నవరంగ్ 70 - గద్వాల్	సంతోష్ - రామాయంపేట
భువనేశ్వరి 70 - ఐజ	శివరామకృష్ణ - వేములవాడ
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట	మహేశ్వరి - రాయ్‌కల్
మరియు మీ అభిమాన థియేటర్లలో	SARTHAK MOVIES



సినీప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీకళ - మూసాపేట్
సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎంక్యూబ్ - అత్తాపూర్
బాలాజి 70 - మహబూబ్‌నగర్	మహేశ్వరి - నారాయణపేట
దుర్గ కెం 70 ఎ/సి - జగిత్యాల	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
మాధవ్ 70 ఎ/సి - ఐజ	రంగ 70 ఎ/సి - వనపర్తి
రాఘవేంద్ర 70 ఎ/సి - జడ్చర్ల	మరియు మీ అభిమాన థియేటర్లలో

RAJENDAR FILMS - 9848162553

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00,10.40PM
ఐ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.40AM
- కాప్రా 10.40AM - కొంపల్లి 10.45AM
వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ
SSV గణేష్ 70 ఎంఎం ఎ/సి - షాద్‌నగర్

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

ఈ నెల 5న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్బీనగర్
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
పరమేశ్వర్ 70 ఎ/సి - షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - నిర్మల్
వెంకటేశ్వర 70 ఎ/సి - మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి - జనగాం
శ్రీకృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి - సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎ/సి - తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE



హరీ్‌షరావును కలిసిన ఆలేరు టీఆర్‌ఎస్‌ నాయకులు

ఆలేరు, జనవరి 2 : ఆలేరు మండలానికి చెందిన టీఆర్‌ఎస్‌ నాయకులు మంగళవారం మంత్రి తన్నీర్‌ హరీశX రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసం లో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు అందచేశారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్‌ఎస్‌ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోహనX రావు, నాయకులు ఆంజ నేయులు, దూడం మధు, మజహర్‌ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై ఆందోళనలు : బీజేపీ

యాదాద్రి, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గ్రామ, మండలస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ నిర్ణయించింది. మంగళవారం జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాం సుందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలో పార్టీ కార్యక్రమాలను సమీక్షించారు. మండల కమిటీలు, వివిధ మోర్చాల పూర్తిస్థాయి కమిటీలను వెంటనే పూర్తిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. మండల స్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రజా పోరాటాలు చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, జిల్లా ఇనX చార్జీ నరేందర్‌రావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్‌, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్‌, దూడల భిక్షం, దోనూరి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నర్ల నర్సింగరావు, పడమటి జగన్మోహనX రెడ్డి, జిల్లా కార్యవర్గంతో పాటు పట్టణ అధ్యక్షులు చందా మహేందర్‌ గుప్తా, అంజనేయులు, ఉపేందర్‌ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు

రాష్ట్రం ఏర్పడినా మారని పేదల బతుకులు : సీపీఎం

భువనగిరి రూరల్‌, జనవరి 2 : ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు గడిచినా పేదలు బతుకులు మాత్రం మారలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్‌, టీ-మాస్‌ జిల్లా కన్వీనర్‌ కల్లూరి మల్లేశం అన్నారు. మంగళవారం పట్టణంలోని హౌసింగ్‌ బోర్డు కాలనీలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్పొరేట్‌ శక్తులకు వనరులను కట్టబెట్టి ప్రకృతిని ధ్వంసం చేస్తు, తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మారుస్తూ, కుటుంబ పాలనను కొనసాగిస్తున్న టీఆర్‌ఎస్‌ ప్రభుత్వంపై పోరాటాలకు టీ-మాస్‌ సిద్ధమవుతుందన్నారు. సమావేశంలో టీ-మాస్‌ స్టీరింగ్‌ కమిటీ సభ్యులు భట్టుపల్లి అనురాధ, దాసరి పాండు, మాయ కృష్ణ, జెట్ట రాములు, రామ్మోహనX , వంగాల సువర్ణ, సంతోష్‌, స్వరూప, లక్ష్మీ, జయంతి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్‌

జనగాం జిల్లా ఇన్‌చార్జిగా కలెక్టర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు



యాదాద్రి, జనవరి 2, ఆంధ్రజ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ కు జనగాం జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం అదనపు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేన పెద్దపల్లి కలెక్టర్‌గా బదిలీ కావడంతో జనగామ జిల్లా ఇన్ చార్జి కలెక్టర్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ ను కేటాయిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించింది.

చిన్నమేడారంలో ఎదురు పున్నమి వేడుకలు

రాజాపేట, జనవరి 2 : జిల్లాలోని రాజాపేట మండలంలో నాలుగు రోజుల పాటు జరిగే అతిపెద్ద జాతర చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం వద్ద మంగళవారం ఎదురుపున్నమి వేడుకలను నిర్వహించారు. బూరుగుపల్లి నుంచి పూజారులు చిన్న మేడారం తరలివెళ్లి గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి బంగారాన్ని (బెల్లం) నైవేద్యంగా సమర్పించారు. ముందుగా పసుపు, కుంకుమలతో బూరుగుపల్లి నుంచి చిలుకల గుట్ట, పులిగుట్టలపైకి వెళ్లి అక్కడున్న ఆలయాల్లో పూజలు నిర్వహించి జెండాలను ఎగురవేశారు. జెండాలు ఎగురవేయడంతో చిన్న మేడారం జాతర ప్రారంభమవుతున్నట్లుగా భావిస్తారు. జాతరకు నెల రోజుల ముందే జెండాలను ఎగురవేసి పనులను ప్రారంభిస్తారు. ఇప్పటినుంచి భక్తులు చిన్నమేడారానికి వచ్చి పూజలు నిర్వహిస్తుంటారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చింతల అంజయ్య, మాజీ చైర్మన్ చింతల నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సంపత్, ఆలయ పూజారులు చింతల ఐలమ్మ, గంధం తిరుపతమ్మ, దేవస్థాన ట్రస్ట్ సభ్యులు సంపత్, కుమార్, మహేశ్, సత్తయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



గద్దెలకు పూజలు నిర్వహిస్తున్న పూజారులు



చిన్నమేడారం సమ్మక్కసారలక్క గద్దెల వద్ద ఒడిబియ్యం సమర్పిస్తున్న పూజారులు